# సూర్య

చిత్తూరు జిల్లా | తిరుపతి జిల్లా

మంగళవారం | 23 జనవరి 2024 | పేజీలు 8


వందల ఏళ్లనాటి కల ..

# సాకారమైన వేళ

- అయోధ్యలో బాల రాముని ప్రాణ ప్రతిష్ట భారతావనికి పండుగ రోజు
- పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలు స్ఫూర్తి దాయకం
- రామనామ శోభా యాత్రలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్



'అంతా రామమయం.. జగమంతా రామమయం' అంటూ కీర్తించబడుతున్న శ్రీరాముని ఆలయాలు నిత్య శోభాయమానంగా విరాజిల్లుతున్నాయి. జిల్లాలో శతాబ్దాల కిందట నిర్మిత మైనవి కొన్ని అయితే.. జీర్ణోద్ధరణ చేసుకుని మరికొన్ని ఆలయాలు నేటికీ నిత్యపూజలందు కుంటు న్నాయి. చరితకు సాక్ష్యాలుగా.. నిత్య పూజలకు నిలయాలుగా భక్తులను పునీతులను చేస్తు న్నాయి. సీతారాముల ఆలయాలు.. అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ నేపథ్యంలో జిల్లాలోని పలు పురా తన సీతారాముల ఆలయాలపై ప్రత్యేక కథనం...

తిరుపతి, మేజర్ న్యూస్:

## జగనన్న పాలన.. చిరస్మరణీయం

-చంద్రగిరిలో మోహిత్ రెడ్డికి క్రమంగా పెరుగతున్న ఆదరణ

-అన్నయ్యను గెలిపించాలంటూ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అభ్యర్థన

-గడప గడపకు సంక్షేమ జాబితాలు అందజేత

చంద్రగిరి, మేజర్ న్యూస్

జగనన్న సంక్షేమ పాలన.. ఎమ్మెల్యే చెవిరెడ్డి ముందుచూపుతో చేసిన అభివృద్ధి పనులతో చంద్రగిరి నియోజకవర్గ రూపురేకలు మారాయని.. చంద్రగిరి చరిత్రలో జగనన్న పాలన చిరస్మరణీయంగా నిలుస్తుందని.. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం చంద్రగిరి పంచాయతీ పరిధిలోని ఇందిరమ్ కాలనీ, బజారు వీధిలలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా రామ మందిరంలో ప్రత్యేక పూజలు చేసిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి ఆ తర్వాత గడప గడపకు వెళ్లి సంక్షేమ పదకాల జాబితాలను అందజేశారు. తండ్రికి తగ్గ



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న హర్షిత్ రెడ్డి

# ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన జిల్లా కలెక్టర్



అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

- జిల్లా వ్యాప్తంగా మొత్తం 15,58,257 ఓటర్లు
- ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు నిరంతర ప్రక్రియ
- ఓటర్ల జాబితా పై సందేహాల నివృత్తికి రాజకీయ పార్టీలతో సమావేశం
- జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్

2024 సంవత్సరం ఓటర్ల జాబితాను సోమవారం జిల్లా కలెక్టర్ ఆయన ఛాంబర్ నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా మొత్తం 15,58,257 ఓటర్లు ఉన్నారని తెలిపారు. జిల్లాలో 7,65,903 మంది పురుష ఓటర్లు, 7,88,725 మంది స్త్రీ ఓటర్లు, 84 మంది ట్రాన్స్ జెండర్లు, 3,379 మంది సర్వీస్ ఓటర్లు, 166 మంది ఎన్ ఆర్ ఐ ఓటర్లు, మొత్తం 15,58 ,257 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. 18-19 సం. ల వయసు గల 33,495 మంది యువ ఓటర్లు నూతనంగా ఓటు హక్కు పొందారని తెలిపారు. ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు నిరంతర ప్రక్రియ అని తద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఓటర్లు తమ వివరాలనుసరిచూసుకోవచ్చునని తెలిపారు. ఓటర్ల జాబితా పై గల సందేహాల నివృత్తికి కి రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆరు నెలల పాటు రెవెన్యూ యంత్రాంగం పారదర్శకమైన ఓటర్ల జాబితాకు కసరత్తు చేసిందనన్నారు.ఓటు నమోదుకు నామినేషన్ కు పది రోజుల ముందు వరకు దంఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఉంటుందని,తుది జాబితాలో ఓటు లేదని ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు .ప్రజలందరూ ఈ విషయాన్ని గుర్తు ఉంచు కోవాలని తెలిపారు. ఓటర్ల నమోదు ప్రక్రియ నిరంతరంగా సాగుతుందని తెలిపారు. తుది ఓటర్ల జాబితా బెంచ్ మార్కుగా భావించాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం ఎప్పుడు అందుబాటులో ఉంటుందని

## నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,00,822

తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో కమిషనర్ డా. జె అరుణ



ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న కమిషనర్

విగ్రహాలను అడ్డం పెట్టుకొని

## భూ ఆక్రమణలు



భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమీషనర్ కు ప్రజాసంఘాలు పిర్యాదు

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్

దేశ నాయకుల విగ్రహాలను అడ్డం పెట్టుకొని భూ దందాలకు పాల్పడుతూ ప్రైవేటు భూములను కాజేస్తున్నారని స్వామి హథీరాం బావాజీ మఠం పరిరక్షణ సమితి

బొజ్జల సుధీర్ రెడ్డి పై

## కేసు నమోదు చేయడం పిరికి పంద చర్య.



మాట్లాడుతున్న కృష్ణ యాదవ్

తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్

తిరుపతి, మేజర్‌న్యూస్

శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి, అతని అనుచరులపై ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ప్రోత్బలంతో పోలీసులు కేసు నమోదు చేయడానికి పిరికిపంద చర్యగా తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలుగు యువత తిరుపతి పార్లమెంటు అధ్యక్షులు అక్షింతల కృష్ణ యాదవ్ పేర్కొన్నారు

# ఎంఎస్ డేటా సైన్స్ కోర్స్ ప్రారంభం



**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్:** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో విదేశాల్లో అందుబాటులో ఉన్న ఎంఎస్ డేటా సైన్స్ కోర్స్ ను ఉపకులపతి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి రూపకల్పన చేసిన రకరకాల సాంకేతిక పరిజ్ఞానం గల కోర్సుల్లో భాగంగా ఎంఎస్ డేటా సైన్స్ కోర్సును నిర్వహించేందుకు అమెరికాలోని 'ఎక్సా ఫ్లూయెన్స్ ఇన్స్' సంస్థతో ఎస్వీయూ ఎమ్ఓయు చేసుకుంది. దీనిని అంతర్జాతీయ స్థాయి సిలబస్‌తో విదేశీ ఆచార్యులత బోధనలతో, విదేశీ కంపెనీలతో సర్టిఫికేషన్ చేయించే దిశగా కోర్సును ఉన్నత విద్యామండలి రూపకల్పన చేసింది. ఈ కోర్సుకు దేశ విదేశాల్లో మంచి ఆదరణ ఉండడం వల్ల ఎక్కువ మంది విద్యార్థులు. అప్లై చేసుకన్నారు.మెరిట్ జాబితా ప్రకారం ఈ విద్యా సంవత్సరం కేవలం 30 మంది విద్యార్థులకు అవకాశం కల్పించారు. ఈ నూతన కోర్సులో చేరిన విద్యార్థులకు తరగతులను ప్రారంభించిన ఉపకులపతి మాట్లాడుతూ, మేధస్సు సహజ సిద్ధం, ప్రయత్నపూర్వకం అనే రెండు రకాలుగా ఉంటుందనీ,మనిషి పరిసరాలతో సర్దుబాటు ద్వారా మేధస్సును పొందుతాడని అన్నారు. డేటా సైన్స్ 1960 దశకంలో స్టాటిస్టిక్స్ రూపంలో ఆరంభమైందని, మనిషిలోని అనేకరకాల మేధస్సులను ఒక చోట చేరిస్తే డేటా సైన్స్ అవుతుందని తెలిపారు. ఈ రోజు సమాచారాన్ని కంప్యూటర్ లో పెడితే డేటాను అదే విభజన చేసి అందిస్తుందని, విద్యార్థులు కొత్తగా ఆలోచించాలని , భిన్న కోణాల్లో ఆలోచించాలని, అప్పుడే మంచి భవిష్యత్తు వుంటుందని అన్నారు. యు.యస్ . నుండి 'ఎక్స్ ఫ్లూయెన్స్ ఇన్' సంస్థ సిఇఓ రవికిరణ్ ఆన్లైన్లో మాట్లాడుతూ,గడిచిన 25 సంవత్సరాలుగా యుఎస్‌లో ఈ కోర్సుకు మంచి డిమాండ్ వుందని, వైద్యంలోని ఆంకాలజీ, పరిశ్రమలు, విద్యాబోధన రంగాల్లో డేటా సైన్స్ కు బంగారు భవిష్యత్తు వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీయూ రిజిస్ట్రార్ ఆచార్య మహమ్మద్ హుస్సేన్, డీన్ ఆచార్య విజయభాస్కర్ రావు, మేనేజ్మెంట్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య నరసయ్య, కోర్స్ కో ఆర్డినేటర్ ఆచార్య అంజన్ బాబు, డి.ఓ.ఏ. డైరెక్టర్ ఆచార్య శ్రీమురళీ, రూసా సి.ఇ.ఓ.వంశీ రాయల్, ఎక్స్ ఫ్లూయెన్స్ సంస్థ లోకల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,00,822

**చిత్తూరు కార్పొరేషన్, మేజర్ న్యూస్:** స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024లో భాగంగా చిత్తూరు నియోజకవర్గ తుది ఓటర్ల జాబితాను ఈఆర్వో, ఆర్డీవో చిన్నయ్య, ఏఈఆర్వో, కమిషనర్ డా. జె అరుణ విడుదల చేశారు. చిత్తూరు ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్ఎస్ఆర్ 2024లో భాగంగా కొత్త ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు అనంతరం తుది ఓటర్ల జాబితాను ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు సోమవారం విడుదల చేశారు. చిత్తూరు నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,00,822గా పేర్కొన్నారు. ఇందులో 97,765 పురుష ఓటర్లు, 1,03,023 మంది మహిళా ఓటర్లు, 34 ట్రాన్స్ జెండర్లు ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఈఆర్ఓ, ఏఈఆర్వోలు మాట్లాడుతూ ఓటర్ల తుది జాబితాను నియోజకవర్గంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో అందు బాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కు వివరాలను సరిచూసుకోవాలని కోరారు. ఏదైనా పొరపాట్లు ఉంటే సవరణకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని ఏమైనా ఫిర్యాదులు ఉంటే మండల, నియోజకవర్గం, జిల్లా ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసుకోనే అవకాశం ఉందన్నారు.

## దొంగ ఓట్లకు కేరాఫ్ చంద్రగిరి

**చంద్రగిరి, మేజర్ న్యూస్ :** చంద్రగిరి నియోజకవర్గాన్ని దొంగ ఓట్లు నమోదుకు కేరాఫ్ అడ్రస్‌గా మార్చారని ఎమ్మెల్యే చెవిరెడ్డి పై చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని ధ్వజమెత్తారు. ఆదివారం దొంగ ఓట్లు నమోదుకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి ఎస్పీ, రామచంద్రాపురం, ఎస్.వి యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ లో పోలీసులకు ఆయన ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కానీ.. రాష్ట్రంలో కానీ దొంగ ఓట్లు నమోదులో చంద్రగిరి నియోజకవర్గం ముందుందని పేర్కొన్నారు. మొన్న పార్ల మెంటు ఎన్నికల్లో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఏ విధంగా దొంగ ఓట్లు నమోదు చేయించారో అధికారుల సస్పెండ్ తో రుజువైందని తెలిపారు. 2019 ఎన్నికల్లో దొంగ ఓట్లుతో ఎమ్మెల్యే అయిన చెవిరెడ్డి మళ్లీ అదేవిధంగా 6 మండలాల ఎమ్మార్వోలు, ఆర్డీవో లాగిన్‌లతో ప్రైవేట్ వ్యక్తులను పెట్టి దొంగ ఓట్లు నమోదు చేయించారని ఆరోపించారు. దొంగ ఓట్లు వాటిపై సాక్ష్యాధారాలతో ఫిర్యాదు చేశామని చెప్పారు. వాటిపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సెంట్రల్ , స్టేట్ ఎలక్షన్ కమిషన్, కలెక్టర్, సైబర్ క్రైమ్ కు ఫిర్యాదు చేశామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని ఎలుపునిచ్చిన ఆయన ఇలాంటి ఎమ్మెల్యే ఉంటే పరిస్థితి మరింత దారుణంగా దిగజారుతుందని చెప్పారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు

## అన్నదానం...

**మంగళం మేజర్ న్యూస్...** అయోధ్యలో శ్రీరామ విగ్ర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పురస్కరించుకొని మంగళం ఆర్టిఓ కార్యాలయం పరిధిలో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నందు సోమవారం అన్నదానం నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ వారు అలంకరణ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు, ఆలయ కమిటీ వారు పాల్గొన్నారు.



# విగ్రహాలను అడ్డం పెట్టుకొని భూ ఆక్రమణలు

**మొదటి పేజీ తరువాయి...** ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ నాయక్ డిమాండ్ చేశారు. భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్వామి హథీరాం బావాజీ మఠం పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఎస్సీ బీసీ సంఘాల ప్రతినిధులు సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ, మున్సిపల్ కమీషనర్ లకు స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ తిరుపతి టౌన్ సర్వే నెంబర్ 242/బి4 లో ఉన్న ఖాళీ స్థలంలో తిరుపతి రూరల్ మండలం అవిలాల శానప్ప కాలనీకి చెందిన శివ, శంకర్, వినాయకం, మోహన్, యాదగిరి భూములను కబ్జా చేసేందుకు ప్రయత్ని స్తున్నారన్నారు. అడ్డుగా వచ్చిన వారిపై దాడులకు పాల్పడతున్నారని అధికారులకు తెలిపారు. భూమిని కాజేసేందుకు ఎలాంటి అనుమతులు లేకుండా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాజ్యాంగ నిర్మాత, యావత్ భారతావనికి ఆరాధ్యులైన బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేసి భూములను కాజేసేందుకు స్వార్థం కోసం వాడుకుంటున్నారని తెలిపారు. గతంలో ఇదే విధంగా అనేక భూములను ఆక్రమించారని, వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. శ్రీస్వామీ హథీరాం బావాజీ మఠం పరిరక్షణ సమితి కోశాధికారి అశోక్ నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్ నాయక్, ఇసి మెంబర్ హరి నాయక్, బిసి సంఘం నాయకులు మురళి, శంకర్ యాదవ్, ఎస్సీ సంఘం నాయకుడు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వందల ఏళ్లనాటి కల సాకారమైన వేళ



**తిరుపతి, మేజర్ న్యూస్:** అయోధ్యలో బాలరామ విగ్రహ ప్రాణప్రతిష్టతో ఎన్నో ఏళ్లనాటి హిందువుల స్వప్నం సాకారమైందన్నారు ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్. సోమవారం జనసేన ఆధ్వర్యంలో శ్రీరామనామ శోభాయాత్రను ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడి ప్రతిష్టతో యావత్ దేశం పులకించిపోయిందన్నారు. ఆ అమృత ఘడియల్లో దేశం మొత్తం భక్తిప్రపత్తులను చాటుకుందన్నారు. రామాలయం లేని ఉరు లేదని, అలాంటిది అయోధ్యలో ఇన్నాళ్ల తరువాత స్వామివారి విగ్రహ ప్రతిష్ట జరగడం చాలా సంతోషమన్నారు. తండ్రి మాటను జవదాటని కొడుకుగా రాముడు, భర్తను అనుసరించిన మహా సాత్విగా సీతాదేవి, అన్న కోసం పరితపించే లక్ష్మణుడు ఇలా కుటుంబ విలువలను చాటి చెప్పిన మాహా కావ్యమే రామాయణం అన్నారు. దశావతారాల్లో ఒక అవతారమైన శ్రీరామ అవతారం సనాతన ధర్మానికి ప్రతీక అని తెలిపారు. తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్.. అయోధ్య రామ మందిర నిర్మణానికి భూరి విరాళాన్ని ఇచ్చారన్నారు. సోమవారం ఆయన అయోధ్యలో మీడియాతో మాట్లాడుతూ భాచోద్వేగానికి లోనయ్యారని, ఇంకా చాలా చేయాలని ఉందని చెప్పడం ఆయన భక్తిప్రపత్తులకు నిదర్శనమన్నారు. అంతకు ముందు ఆయన జనసేన శ్రేణులతో కలిసి పంచముఖ అంజనేయస్వామి ఆలయం నుంచి రాములవారి ఆలయం వరకు రామనామ సంకీర్తన చేసుకుంటూ వెళ్లారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి అకేపాటి సుభాషిణి,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు హేమకుమార్, ఆనంద్, బాటసారి, రాయలసీమ కార్యనిర్వాహన కమిటీ సభ్యులు కొండా రాజమోహన్, నగర కమిటీ నాయకులు లక్ష్మి, రుద్రాకిషోర్, కిరణ్ కుమార్, హేమంత్, పురుషోత్తం, సాయి దేవుడు యాదవ్, సాయి కుమార్, మనోజ్ కుమార్,అర్బన్ అధ్యక్షుడు జనసేన సాయి, జనసైనికులు మోహిత్, ఇంద్ర తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి...

## బొజ్జల సుధీర్ రెడ్డి పై కేసు నమోదు చేయడం పిరికి పంద చర్య..

. మంగళవారం కృష్ణ యాదవ్ తిరుపతిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆయన అనుచరుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయని, ఆయనకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. ఇటీవల బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి రిషిత రెడ్డి, పార్టీ కార్యకర్తలతో కలిసి శ్రీరామ్ నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రచారం నిర్వహిస్తుండగా వైసిపి అల్లరిమూకలు దాడి చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు. ఈ ప్రజాస్వామ్యంలో ఎవరు ఎక్కడైనా స్వేచ్ఛాయితంగా తిరిగి ప్రచారం చేసుకునే హక్కు ఉందని కానీ, ఒక్క కాళహస్తి నియోజకవర్గం లో ఎమ్మెల్యే భూ కబ్జాలు బుధందాలు దౌర్జన్యాలతో ప్రజలంతా బంబేలు చెందుతున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారని, 2024 ఎన్నికలలో బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తెలుగు యువత ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలలో పర్యటించి ప్రజలకు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించి బుద్ధి చెప్పేందుకు సన్నద్ధం చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా బియ్యపు మధుసూదన్ రెడ్డి కి రోజులు దగ్గరపడ్డాయని ప్రజలంతా బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అక్షింతల కృష్ణ యాదవ్ తెలిపారు.

## ఓటర్ల తుది జాబితా విడుదల చేసిన జిల్లా కలెక్టర్

చెప్పారు.క్షేత్రస్థాయి లో ఎలాంటి సమస్యలు వచ్చిన తన దృష్టికి లిఖిత పూర్వకంగా తీసుకురావాలన్నారు. గతంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలలో ఇచ్చిన అభ్యంతరాలను పరిశీలించామన్నారు. ఎన్నికల సంఘం రూపొందించిన యాప్‌లో అధికంగా ఓటర్లు నమోదు చేసుకున్నారన్నారు. బిఎల్ఓ లు ప్రతి ఇంటికి వెళ్లి క్షేత్రస్థాయి లో ఓటర్ల పరిశీలన చేశారన్నారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారీకి బిఎల్ఓ లకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామన్నారు. ఇంటింటి సర్వేలో వచ్చిన ప్రతి అభ్యంతరాన్ని, చేర్పులు మార్పులను పకడ్బందీగా పరిశీలించామన్నారు. ఐదు కన్నా ఎక్కువ అభ్యంతరాలు వచ్చిన వాటిని ప్రత్యేక కమిటీతో పరిశీలన చేయించినట్లు తెలిపారు. మృతి చెందిన ఓటర్లను సంబంధిత ఆధారాలతో తొలగించినట్లు తెలిపారు. ఇటీవల జారీ చేసిన డ్రాఫ్ట్ రోల్ పైనే మార్పులు చేర్పులు చేయడం జరిగిందన్నారు. తుది ఓటర్ల జాబితా కాపీలు అన్ని తహసిల్దార్ కార్యాలయాలకు, ఆయా గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు పంపడం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో డిఆర్ఓఎం రాజశేఖర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న ,ఎలక్షన్ సెల్ సూపరెండెంట్ బ్యూలా, బిజెపి తరఫున అట్లూరి శ్రీనివాస్, టిడిపి తరఫున దొరబాబు, సురేంద్ర కుమార్,వై ఎస్ ఆర్ సి పి తరపున ఉదయ్ కుమార్, కాంగ్రెస్ నుండి భాస్కర్, పరదేశి, ఆమ్ ఆద్మీ తరపున లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న పాలన.. చిరస్మరణీయం

తనయునిగా జనం ముందుకు వచ్చిన తన అన్నయ్య మోహిత్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలంటూ అభ్యర్థించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా.. అనునిత్యం చంద్రగిరి ప్రజల సంక్షేమం కోసం క్రుషి చేశారని, కరోనా వంటి కష్టం వచ్చినా.. వరదలు వంటి విపత్తు వచ్చినా.. ఎవ్వరికి ఏ ఆపద వచ్చినా సరే నేనున్నాను అంటూ అండగా నిలిచారంటూ గుర్తు చేశారు. అంతేకాదు పండుగలు వచ్చినా పర్వదినాలు వచ్చినా తన కుటుంబ సభ్యులకంటే ఎక్కువగా ప్రజలకు ఏదో ఒకరకంగా సాయం చేస్తూ ప్రతి ఇంటికీ ఓ పెద్ద దిక్కుగా నిలిచే మంచి మనస్సున్న వ్యక్తిగా అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. చెవిరెడ్డి చేసిన మేలుకు రుణం తీర్చుకోవాలంటే ఆయన బిడ్డను ఎమ్మెల్యేగా చేయడం ఒక్కటే తమకున్న అవకాశం అంటూ పలువురు మహిళలు బహిరంగంగా స్పష్టం చేశారు.

కోదండరామునికి సారె సమర్పణ..

అయోధ్యలో బాలరాముని ప్రతిష్టాపనను పురస్కరించుకుని చంద్రగిరి పట్టణంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వెలుపల భారీ ఎత్తున ఏర్పాటు చేసిన బాలరాముని చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట చంద్రగిరి మండల పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సూర్య
మంగళవారం
23 జనవరి 2024

# జగనన్నకు చెప్పనుబోతే అరెస్టులా




## కార్మిక సంఘాలు నాయకులు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి నియోజకవర్గం అంగన్వాడీలు తమ న్యాయపరమైన సమస్యలను రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి వివరించేందుకు విజయవాడకు వెళితే అక్రమంగా అరెస్టు చేస్తారా అంటూ కార్మిక సంఘాలు నాయకులు మండిపడ్డారు. విజయవాడలో అంగన్వాడి నాయకులు అరెస్టులు, నిర్బంధానికి వ్యతిరేకంగా సోమవారం స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సిఐటియు, ఏఐటీయూసీ, ఐఎఫ్టియు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య మాట్లాడుతూ అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంగన్వాడీలు తమ జీతాలను పెంచమని అడగడం గొంతెమ్మ కోర్కేమీ కాదనీ, పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా వారి డిమాండ్ సబబేనని స్పష్టం చేశారు. అంగన్వాడీలు నిరవధిక సమ్మె నెలన్నర రోజులకు చేరుకున్నా గానీ, ప్రభుత్వంలో ఎలాంటి స్పందన లేకపోగా వారి ఉద్యమాన్ని అణచివేసే ధోరణిలోనే ముందుకు పోవడం బాధాకరమన్నారు. దీంతో అంగన్వాడీలు కోటి సంతకాలతో జగనన్నకు చెబుదామని విజయవాడ బయలుదేరితే ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడం జగన్ నిరంకుశత్వానికి పరాకాష్టగా నిలుస్తుందని ధ్వజమెత్తారు. ఇకనైనా ప్రభుత్వ తీరులో మార్పు రాకుంటే భవిష్యత్తు ఉద్యమం మరింత ధాటిగా ఉంటుందని హెచ్చరించారు. ఏఐటీయూసీ నాయకులు జనమాల గురవయ్య, మించిల శివకుమార్, గోపి, సిఐటియు నాయకులు వెంకటేష్, సంక్రాంతి వెంకటయ్య, గురునాథం, అన్వర్ బాషా, ఈశ్వరయ్య పలువురు అంగన్వాడీలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలోకి వలసలు



తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :శ్రీకాళహస్తి నియోజకవర్గం, ఏర్పేడు మండలం, పాపానాయుడు పేట, మర్రిమంద గ్రామం నుంచి 70 కుటుంబాలు వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరారుఊరందూరు గ్రామంలో కేశవులు, ముని రెడ్డి, సీతాపతి ఆచారి, రవి కుమార్, శ్రీనివాస్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి బొజ్జల సుధీర్ రెడ్డి సమక్షంలో టీడీపీ లో చేరారు, తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మర్రిమంద గ్రామం నుంచి 50 కుటుంబాలు మరియు వారు షేక్ జాఫర్,. మునిరత్నం, ధన, కళ్యాణకుమార్, శ్రీకాంత్, హరి, విజయ్, సాయి, వెంకటేష్, హేమంత్, మంజునాథ్, మునీంద్ర, ఫతాన్ దిలీషాద్, షమీనా, వసంత, యువరాణి, జగదీష్ పాపానాయుడు పేట నుండి రోశయ్య, కందప్ప, జాఫర్, శ్రీనివాసులు, మురుగా, ల్లబ్బా, మురుగప్ప, లోకేష్, కామరాజు నాయకులు కిష్టప్ప తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చు కున్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచకం, రౌడీ యుజం నచ్చక గోపాలన్న పాలన కోసం టీడీపీలో చేరినట్లు తెలిపారు.

## రామాలయంలో ప్రత్యేక పూజలు



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్ :**అయోధ్యలో బాల రాముడి విగ్రహం ప్రాణ ప్రతిష్ఠ సందర్భంగా సోమవారం ఇందిరానగర్ లోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీ సీతారాములు, లక్ష్మణ్, ఆంజనేయ స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి నూతన వస్త్రాలు సమర్పించారు. విగ్రహ ప్రతిష్ట సమయానికి హారతులు ఇచ్చి, భక్తులను అక్షింతలతో పూజారి మురళీ శర్మ ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరానగర్ వాసి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వరప్రసాద్ చేతుల మీదుగా పూజా కార్యక్రమం నిర్వహించినట్లు ఆలయ సేవ కులు కల్లుపల్లి సురేంధర్ రెడ్డి, పోటో చంద్ర, రెడ్డిప్రసాద్ బాబు, దీపూ తెలిపారు.

## వీధికి నామకరణం చేసిన వార్డు ప్రజలు

శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ : పట్టణం 16 వవార్డు మార్కెటింగ్ కమిటీ ఎదురుగా ఉన్న వీధిని గణపతి విధిగా నామ కరణం చేసిన వార్డు ప్రజలు. ఈ సందర్భంగా అయోధ్యని జన్మదినం పురస్కరించుకొని అయోధ్య రామ మందిరంలో శిల ప్రతిష్ట సందర్భంగా వార్డు ప్రజలందరూ పాల్గొని సూచిక బోర్డును గణపతి విధిగా ఏర్పాటు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో జనార్ధన్ స్వామి, మాజీ ఎంపీపీ వెంకట్ రెడ్డి, నాగరత్నమ్మ, వెంకట రెడ్డి, ప్రసున్న దొరస్వామి రెడ్డి,శ్రీదేవి ,రఘునా ధరె డ్డి,సెల్వరాజన్ ,దనమ్మ,నీరజ, టి సి బత్తెయ్య, గురవా రెడ్డి ,ప్రసాద్ వర్మ,సుబ్రమణ్యం రెడ్డి తదితర లు పాల్గొని ఆధ్యాత్మికతో పేద ప్రజలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసన్న దొరస్వామి రెడ్డి మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి చెందుతున్నా ఈ వీధికి గుర్తింపు లేదని పానగల్ రోడ్డు అంటారే తప్ప ఈ వీధి వార్డులో చాలా వారికి తెలియదని సమీపంలో బ్యాంకులు, మార్కెటింగ్ కమిటీ కార్యాలయం, ఆర్డీఓ కార్యాలయంతో పాటు ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయని కావున వీధి ప్రజలందరూ కలిసి అయోధ్యని జన్మదిన సందర్భంగా గణపతి వీధిగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు.




కులమతాలకు, రాజకీయ పార్టీలకు అతీతంగా

## శ్రీరామ నామస్మరణతో మారుమోగిన శ్రీకాళహస్తి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్ :** శ్రీరాముని జన్మస్థలం అయోధ్యలో బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట చేసిన శుభ సందర్భంగా అనుబంధ రామాలయమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయ అనుబంధ రామాలయంలో ప్రాణప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి దేవస్థానం చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు బోర్డు సభ్యులు స్వాగతం పలికి శ్రీరామచంద్ర ప్రభు దర్శనానంతరం వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయోధ్య నుండి వచ్చిన అక్షింతలను బియ్యపు పవిత్ర రెడ్డి మరియు బోర్డు సభ్యులు ప్రజలకు అందజేశారు. అనంతరం హనుమంతుని వాహనంపై శ్రీరామచంద్ర ప్రభు పురవీధుల్లో ఊరేగుతూ భకులను కటాక్షించారు. హనుమంత వాహన సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే కోలాటం కళాకారులతో కలిసి చిందేసి రామ భజన చేశారు, అలాగే శ్రీరామునికే రథసారథిగా మారి స్వామి వారి ప్రతిమ ఉన్న రిక్షాను తొక్కి హనుమంతుని వలె శ్రీరాముని సేవించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, పుల కృష్ణయ్య, శెట్టిపల్లి సురేష్, బోర్డు సభ్యులు బుల్లెట్ జయ శ్యామ్, పసల సుమతి, రమ ప్రభ,లక్ష్మి, సునీత, శ్రీదేవి, సుబ్బరాయులు, చింతామణి పాండు, స్వర్ణమూర్తి, కొల్లూరు హరి నాయుడు, గణేష్, అట్ల రమేష్, గోపి,మని, సిద్దులు గారి మురళి, శివ కుమార్ యాదవ్, పసల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే

## లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేడుకలు



**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లా,సత్యవేడు నియోజకవర్గం,వరదయ్యపాలెం,మరియు బి ఎన్ కండ్రిగ మండలాల్లోని సంతోష పురం,గాంధీ పురం,మొక్కల చేను, రామాపురం(రామిరెడ్డి పాలెం గిరిజన కాలనీ), కృష్ణాపురం (కాంబాక్కం గిరిజన కాలనీ), వరల్డ్ విలేజెస్ డెవల్పమెంట్ లో భాగంగా మౌలిక వసతులే కాకుండా అధ్యాత్మిక కార్యక్రమం సైతం చేపట్టడం జరిగింది.గోవర్ధనపురం లోకా ఫౌండేషన్ కార్యాలయం ఆవరణలో లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ జి ఆధ్వర్యంలో బాలరాముని ప్రాణ పతిష్ట కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ప్రజలు వీక్షించేందుకు తగు ఏర్పాట్లు చేశారు.ప్రాణ ప్రతిష్ట అనంతరం భక్తులకు తీర్ధ ప్రసాదాలు అందించారు.సాయంత్రం శ్రీరాముని శ్రీమూర్తికి భక్తుల గోత్ర నామాలతో అర్చనలు,పూజ కార్యక్రమం నిర్వహించారు. మహిళలు దీపాలు వెలిగించి పండుగ వాతావరణంను కల్పించి, పూజా కార్యక్రమంలో పాల్గొ న్నారు. అర్చకులు నారాయనాచారులు వేద మంత్రాలతో కార్యక్రమం నిర్వహించగా, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి శవం

కార్వేటినగరం (మేజర్న్యూస్) : కార్వేటి నగర మండల ఎంపీడీవో కాంప్లెక్స్ వైఎస్ఆర్ విగ్రహం వద్ద గత కొన్ని రోజులుగా ఒక వృద్దుడు అక్కడే ఉంటున్నాడు. సోమవారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా అతను మరణించడం జరిగినది. బంధుమిత్రులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీసులను సంప్రదించ ండి.ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ లతా బాలాజీ స్థానిక పోలీసులకు సమాచారా అందించడంతో పోలీసులు సంఘటన స్థలానికి వచ్చి మృతదేహాన్ని పరిశీలించారు. ఇతని బంధువులు ఎవరైనా ఉంటే స్థానిక పోలీస్ స్టేషన్లో వివరాలు తెలుసుకోవచ్చు అని ఏఎస్ఐ మునికృష్ణ తెలిపారు



మృతదేహాన్ని పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

# వీధి కుక్కల సమస్యను పరిష్కరిస్తాం : కమిషనర్ హరిత

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** నగరంలోని వీధి కుక్కల సమస్యలను పరిష్కరించాలని స్పందనలో ఫిర్యాదు చేయగా దీనిపై స్పందించిన కమిషనర్ వీధి కుక్కల సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ హరిత హామి ఇచ్చారు. కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్ స్పందన కార్యక్రమంలో కమిషనర్ హరిత,డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ పాల్గొని అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కు 15, స్పందనకు 10 పిర్యాధులు అందాయి. నగరంలోని మంచాలవీధి, అనంత వీధుల్లో వీధి కుక్కల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక టీమ్ ద్వారా పట్టుకొని తూకివాకం దగ్గరున్న కుక్కల కేంద్రంలో పంపి, వాటికి వ్యాక్సిన్ పునరుత్పత్తి కాకుండా ఆపరేషన్లు చేస్తున్నామన్నారు. కేంద్ర న్యాయ మార్గదర్శకాలు మేరకు పాటిని అంగ పాటి ప్రదేశాల్లో వదిలేస్తామని చెప్పారు. పద్మావతి నగర్, కాటన్ మిల్లు ప్రాంతాల్లో కాలువలు, రోడ్లు నిర్మించాలని, పీకే లేఔట్ లో సగం నిర్మాణంలో ఆపేసిన కాలువను పూర్తిచేయాలని, వెంకటరెడ్డి నగర్, న్యూ ఇందిరానగర్ ప్రాంతాల్లో యుడిఎస్ సమస్యను పరిష్కరించాలని, కొత్తపల్లి ప్రాంతంలో కాలువలు, రోడ్లు, లైట్లు ఏర్పాటు చేయాలని, కాగితాల సందులో కాలువను సరిగా శుభ్రపరచడం లేదని, కొన్ని ఏరియాల్లో డ్రైనేజి సమస్యలపై వచ్చిన పిర్యాధులపై కమిషనర్ స్పందిస్తూ ఫిర్యాదులను త్వరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్లు చంద్రశేఖర్, వెంకట్రామిరెడ్డి, రెవెన్యూ అధికారులు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్వేష్ రెడ్డి, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర రెడ్డి, మేనేజర్ చిట్టి బాబు, డిఈలు, సూపరింటెంట్లు, ఆర్.ఐలు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కమిషనర్ హరిత

# కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు


పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

**తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్ :** అయోధ్య శ్రీంాములవారి విగ్రహ ప్రాణప్రాతిష్ట సందర్భంగా తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీకోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి గోమాతను అందంగా అలంకరించి పూజించి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు చీర్ల కిరణ్ మీడియాతో మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్క డా లేనివిధంగా అయోధ్యలోని శ్రీరాముని ఆలయంలో కాలి అడుగుతో కొలిచి ఆలయ డిజైన్ చేశారన్నారు. పది తీవ్రత భూకంపం వచ్చిన తట్టుకునే విధంగా ఆల యాన్ని నిర్మించడం జరిగిందని, ఈ ఆలయంలో బాల రాముడుపై సూర్యకిరణాలు ప్రసరించేలా నిర్మాణం చేపట్టారని, ఆలయంలో ఇనుము వాడకుండా ఆలయ నిర్మాణం పనులు చేపట్టారని తెలిపారు. 115 దేశాల మట్టి, నీళ్లతో ఆలయ నిర్మాణం చేపట్టారని, ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ దేవాలయంగా అయోధ్య రామాలయం నిలిచిందన్నారు. సుమారు వందల సంవత్సరాల తరువాత అయోధ్య రామయ్య పట్టాభిషేకం 132 కోట్ల దేశ ప్రజలు గర్వపడేలా శ్రీరామ విగ్రహ ప్రాణప్రాతిష్ట చేపట్టారని తెలిపారు. ఈ వేడుకను దేశంలోని ప్రతి ఒక్కరూ పండగ లా అంగరంగా వైభావంగా జరుపుకుంటూ ఈ అద్భుత ఘటంలో మధుర క్షణాలలో మనం జీవించి ఉండడం ఒక గొప్ప వరంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రేఖ, వంకీపురం పవన్, మణికంఠ, ధరణి కుమార్, ఈశ్వర్ నాయక్, సింగరబాబు, వరప్రసాద్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## శ్రీ కొండ మల్లేశ్వర స్వామికి అభిషేక పూజలు


పూజలు చేస్తున్న ఉభయ దారులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** మండలంలోని మాంబేడు పంచాయితీ డిఆర్ఎన్ కండ్రిగ గ్రామ సమీపంలోని అరుణగిరి క్షేత్రము లో వెలసి ఉన్న శ్రీ జ్ఞాన ప్రసూ నాంబ సమేత కొండ మల్లేశ్వర స్వామికి సోమవారం అభిషేక పూ జలు చేశారు. స్వా మివారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తు లకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు స్వామివారిని దర్శిం చుకుని తీర్థప్రసాదాలు అం దుకున్నారు. అయోధ్యలో శ్రీరా ముడి విగ్రహా ప్రతిష్ట జరగడంతో భక్తులు అధిక సంఖ్యలో త రలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం అన్న మయ్య కీర్తనలతో భక్తు లను అలరింపజేశారు. భక్తులకు అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యనిర్వహకులు ఏర్పా ట్లను పర్యవేక్షించారు

## రామ నామంతో పులకించిన ఆలయాలు


దర్శనాయిని వేచివున్న భక్తులు

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్ :** అయోధ్యలో బాల రాముడి ప్రాణ ప్రతిష్ట జరగడంతో సోమవారం మండలంలోని పలు ఆ లయాలలో భక్తులు శ్రీరామ నామం జపించ డంతో పులకిం చాయి. మండలం లోని పలు గ్రామాల్లోని ఆలయాల్లో భక్తు లు భజనలు చేస్తూ శ్రీ రామ కీర్తనలు జపించారు. మరి కొన్ని చోట్ల భజన బృందాలతో హరినామ భజనలు చేశారు. అనం తరం స్వామివారిని దర్శించుకున్నారు

## మండలంలో పులకరించిన రామాలయాలు


పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వరదయ్యపాలెం,మేజర్ న్యూస్ :** అయోధ్య బాల రాముని ప్రా ణ ప్రతిష్ట సందర్భంగా మండలంలో పలు చోట్ల వేడుకలు ని ర్వహించారు.ప్రజలు ప్రత్యక్ష ప్రసారం ద్వారా దూరదర్శిని నందు వీక్షించారు.లోకా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్యాలయ ఆవరణలో శ్రీరాముని చిత్ర పటానికి పూజలు నిర్వ హించి,ప్రత్యక్ష ప్రసారాన్ని రామ భక్తులు వీక్షించెందుకు అను వైన వాతావరణం కల్పించారు.ప్రాణ ప్రతిష్ట అనంతరం పా నకం ప్రసాదాన్ని అందించారు.నైస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ నందు విద్యార్థులచే శ్రీరామ్ అక్షర రూపంలో ఏర్పాటు చేసిన విధానం అందరినీ ఆకట్టుకుంది.వివిధ ప్రాంతాల్లో అధ్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు.

## శ్రీవారి సేవలో పలువురు ప్రముఖులు



**తిరుమల మేజర్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. తిరుమల శ్రీవారిని సోమవారం ఉదయం విఐపి విరామ సమయంలో ఏపీ నీటపారుదల శాఖామంత్రి అంబటి రాంబాబు., మాజీ బీజేపీ రాజ్యసభ సభ్యుడు సుజనా చౌదరిలు వేర్వేరుగా స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు సమర్పించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగాఆలయ అధికారులు శ్రీ వారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక అభిషేకం

**శ్రీకాళహస్తీ (మేజర్‌న్యూస్) :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, శ్రీకాళహస్తి మేజర్ న్యూస్: శ్రీకాళ పాస్తీశ్వర స్వామి దేవస్థానంలో పరమశివుడికి భక్తుడైన భక్తకన్నప్ప శైవకం చెందిన రోజు సందర్భంగా దేవస్థానంలో భక్త కన్నప్ప విగ్రహానికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు, ఈ అభిషేకంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం ఈవో కేఎస్ రామారావు పాల్గొన్నారు. ముందుగా ఆలయ అర్చకులు, వేదపం డితులు ఆధ్వర్యంలో కలశ స్థాపన పూజలు నిర్వహిం చారు, అనంతరం. స్వామివారికి పాలు పెరుగు పంచామృతం,తేనె,సుగంధ ద్రవ్యాలుతో ప్రత్యేక అభిషేకము నిర్మించారు, అనంతరం స్వామి వారికి ధూప దీప నైవేద్యం సమర్పించి స్వామివారికి విశిష్ట అలంకారంనీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణాకర్ గురుకుల్, పరిచారకులు గోవింద్ శర్మ, వేద పండితులు, దేవస్థానం అధికారులు మరియు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



గోమాతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## శ్రీ కాలభైరేశ్వర స్వామివారి సేవలో పూతలపట్టు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి

**ఐరాల, మేజర్ న్యూస్ :**పూతలపట్టు నియోజ కవర్గం,మండల కేంద్రమైన తవణంపల్లెలోని కొండపై కొలువైయున్న శ్రీ కాలభైరేశ్వర స్వామి వారిని పూతలపట్టు టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళిమోహన్ సోమవారం దర్శించుకున్నారు. స్వామి వారి సందర్శ నార్థం విచ్చేసిన వారికి తవణంపల్లి మండల టిడిపి అధ్యక్షులు దిలీప్, స్థానిక నాయకులు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏ ర్పాట్లు చేశారు. శ్రీ కాలభైరేశ్వర స్వామి ఆలయ చరిత్రను మురళిమోహన్ కు అక్కడి స్థానిక నాయకులు వివరించారు. తరువాత వారికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అ ం దజేశారు. శ్రీ కాలభైరేశ్వర స్వామి వారి ఆశీస్సులు అందుకున్న అనంతరం ప్రక్కనే నూతనంగా నిర్మిస్తున్న శ్రీ ఓంశక్తి అమ్మవారి ఆలయంను డాక్టర్ కలికిరి మురళి మోహన్ సందర్శించి అమ్మవారి ఆశీస్సులు అందు కున్నారు. ఓంశక్తి అమ్మవారి ఆలయంలో డాక్టర్ కలికిరి మురళిమోహన్ వారికి స్థానిక మండల నాయకులు పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తవణంపల్లె మండలం అధ్యక్షుడు గాలి దిలీప్ కుమార్, తవణంపల్లె క్లస్టర్ ఇన్ ఛార్జ్ సునీల్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.


కార్యక్రమంలో పాల్గొన్న టీడీపీ అభ్యర్థి

శ్రీ సీతారాముల అనుగ్రహం

# పరిపూర్ణంగా లభించాలి... ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులును హనుమంత వాహనంపై ఉంచి చతుర్మాడా వీధులల్లో వైభోపేతంగా ఊరేగించారు. అయోధ్యలో శ్రీ రాముని విగ్రహ ప్రతిష్ట మహెూత్సవాన్ని పురస్కరి చుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నెహ్రు రోడ్ లో వెలిసి ఉన్న శ్రీరామ మందిరంలో విశేష పూజలు చేపట్టారు. రామాలయంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులకు విశేష దివ్య అలంకారాలు చేసి విశిష్ట పూజలు జరిపారు. ఈ విశేష పూజలకు శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,ఈవో రామారావు విచ్చేసి పాల్గొన్నారు. అనంతరం ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి హనుమంత వాహనంపై కొలువు తీర్చి చతుర్మాడా వీధుల్లో ఊరేగింపు చేపట్టారు.మంగళ వాయిద్యాలు కోలాట భజనలు భక్తుల శ్రీరామనామ స్మరణలు నడుమ హనుమంత వాహనంపై జగదభిరాముడు శ్రీరాముడు భక్తులను అనుగ్రహిస్తూ దివ్య దర్శనం ప్రసాదించారు. శ్రీరామ చిత్రపటంతో పాల్గొని జైశ్రీరామ్ అంటూ గ్రామోత్సవంలో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో కెఎస్ రామారావులు రామయ్య ఆలయంలో పూజలు చేసిన అక్షింతలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దేవస్థానం మాట్లాడుతూ 500 ఏళ్ల తర్వాత అయోధ్యలో మళ్ళీ రామయ్య విగ్రహ ప్రతిష్ట ప్రతి ఒక్కరికి ఆనందకరమన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 170 రామ మందిరాలు నిర్మాణానికి టీటీడీ నిధులు ఇప్పించామన్నారు. రామయ్య అనుగ్రహం అందరికీ లభించాలన్నారు. దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ 500 ఏళ్లు తర్వాత అయోధ్యలో రామయ్య విగ్రహా ప్రతిష్ట సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ సీతారాముల వారి గ్రామోత్సవం కార్యక్రమాన్ని భారీ ఎత్తున ఏర్పాటు చేశామని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం అందరికీ కూడా శ్రీ సీతారాముల వారికి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటుందని కోరుకుంటున్నాను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు జయశ్యామ్ రాయల్, కొండూరు సునీత, రమాప్రభ, లక్ష్మీ, పసలు సుమతి ప్రత్యేక ఆహ్వానిత సభ్యులు జూలకంటి సుబ్బారావు, చింతామణి పాండు, శ్రీదేవి,బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు చంద్రప్ప,పూల కృష్ణమూర్తి,ఉప్పు కిష్టయ్య, అంజూరు బాలసుబ్రమణ్యం, స్వర్ణ మూర్తి, పగడాల రాజు, మొగరాల గణేష్, శెట్టిపల్లి సురేష్, వెంకటసుబ్బయ్య, గోపి గౌడ్, గిరి గౌడ్, గరికిపాటి రమేష్, వేలూరు రమేష్, పసల కిష్టయ్య, కొల్లూరు హరినాథ్ నాయుడు, గిరి ప్రసాద్ గౌడ్, బాలా గౌడ్, దేవస్థాన అధికారులు ఏఈఓ వెంకటసుబ్బయ్య, సతీష్ మాలిక్, టెంపుల్ సూపర్డెంట్, నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శన్ నాయుడు, సబ్ టెంపుల్ ఇన్చార్జ్ లక్ష్మయ్య, ఏఈ శివ కిషోర్, ఎలక్ట్రికల్ ఏఈ, మురళి, వర్క్ ఇన్స్పెక్టర్, బాలాజీ, స్థపతి, కుమార్, చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు దేవస్థానం సిబ్బంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.


అక్షింతలు పంపిణీచేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

## ధర్మగిరిలో ఘనంగా సంపూర్ణ వాల్మీకిరామాయణ పారాయణం



వాల్మీకిరామాయణ పారాయణంలో పాల్గొన్న అర్చకులు

అయోధ్య రామాలయ ప్రాణప్రతిష్ట కార్యక్రమాన్ని పురస్కరించుకుని తిరుమల ధర్మగిరి వేద పాఠశాలలో సోమవారం సంపూర్ణ వాల్మీకిరామాయణ పారాయణం ఘనంగా జరిగింది. ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ వేంకటే శ్వర స్వామివారికి, శ్రీ సీతాలక్ష్మణ సమేత రాములవారికి, హనుమంతుల వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బాలకాండ, అయోధ్యాకాండ, అరణ్యకాండ, కిష్కింధా కాండ, సుందరకాండ, యుద్ధకాండలు కలిపి 20 వేలకు పైగా శ్లోకాలను పారాయణం చేశారు. అదేవిధంగా యాగశాలలో వేద విద్యార్థులతో ఏడు వేదశాఖల సంపూర్ణ మూలపా రా యణం చేపట్టారు. వీటితోపాటు ఆనందనిలయంలో ప్రబంధ, ఆగమ విద్యార్థులతో సీతారామ మంత్రానుష్టానం, కార్యాలయంలోని హాలులో స్మార్త విద్యార్థులతో లక్ష్మణ, హనుమ మంత్రానుష్టానం చేశారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.అవధాని, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థికి ఘన స్వాగతం



ఐరాల, మేజర్ న్యూస్: పూతలపట్టు నియోజకవర్గం, బంగారుపాళ్యం మండలం, తుంబకుప్పం దళితవాడలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కలికిరి మురళీమోహన్ కు మహిళా శక్తులు ఘన స్వాగతం పలికి ఆశీర్వాదాలు అందించారు. 150 మంది మహిళా శక్తులు మేల్ మరవత్తూరుకు ఇరుముడితో పయనమవుతున్న డాక్టర్ మురళీ మోహన్ ప్రత్యేక ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు అక్కడికి హాజరైన మురళీమోహన్‌కు మహిళా శక్తులు ఆడిపాడి ఆత్మీయ స్వాగతం పలికారు. మహిళాశక్తులు ఓంశక్తి అమ్మవారి పాటకు వేసిన డ్యాన్స్‌ను డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఆశ్చర్యానికి అనందోత్సవం చెందారు. ఈ సందర్భంగా మహిళాశక్తుల ప్రయాణ ఖర్చుల నిమిత్తం కొంత మొత్తం నగదును మహిళాశక్తులకు అందించి ఆశీస్సులు తీసుకున్నారు. ఓంశక్తి అమ్మవారి ఆశీస్సులతో పూతలపట్టు నియోజకవర్గంలో డాక్టర్ కలికిరి మురళీమోహన్ ఎమ్మెల్యేగా విజయం సాధిస్తారని మహిళాశక్తులు ఆశీర్వాదం అందించారు. ఈ కార్యక్రమంలో,బంగారు పాళ్యంమండల టి డి పి అధ్యక్షులు ఎన్.పి. జయప్రకాష్, మండల యువత అధ్యక్షుడు రమేష్, ప్రధానకార్యదర్శి జనార్ధన్ గౌడ్, సింగల్ విండో హేమచందర్ నాయుడు, మాజీ సర్పంచ్ కన్నయ్య, మాజీ మండల యువత బికే.గిరిబాబు, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి టి.కే.హరిప్రసాద్, సినియర్ నాయకులు వి.వాసు, గురుస్వామి యాదవ్, తుంబకుప్పం గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం, లోక, బాబోజీ, చిట్టెమ్మ, కన్నమ్మ, అను, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌ది జన రంజక పాలన

: తుడ చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి
: బ్రాహ్మణ పట్టులో నూతన భవనాలు ప్రారంభం



తిరుపతి రూరల్, మేజర్ న్యూస్: ప్రజలకు మెరుగైన పాలన కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి జన రంజక పాలనను అందిస్తున్నారని తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి తెలిపారు. బ్రాహ్మణపట్టు గ్రామంలో ఎకరా స్థలంలో ఆహ్లాదకర వాతావరణంలో కోటి రూపాయలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనంతో పాటు ఆర్బీకే, వైఎస్సార్ హెల్త్ క్లినిక్, మహిళా స్వయం సహాయక సంఘ భవనాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ప్రజల సౌకర్యార్థం ఒకే చోటున రూ.43 లక్షలతో గ్రామ సచివాలయం, రూ.23.94 లక్షలతో రైతు భరోసా కేంద్రం, రూ.20.80 లక్షలతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్, రూ.14 లక్షలతో మహిళా స్వయం సహాయక సంఘ భవనం నిర్మాణం జరిగినట్లు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు అందుకున్న లబ్ధిదారుల వివరాలను సచివాలయంలో ప్రదర్శించాలని అధికారులను ఆదేశించారు. ఈక్రాప్ ఎలా చేస్తున్నారని ఆర్బీకే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లో డాక్టర్, సిబ్బందిని పలకరించి ప్రజలకు అందిస్తున్న సేవలను ఆరా తీశారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది లేకుండా మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఉద్యోగులు, సిబ్బంది ఎంతమంది ఉన్నారని ప్రశ్నించారు. వసతులపై ఆరా తీశారు. స్థానిక నేతలు, కార్యకర్తలతో మాట్లాడారు. గతంలో అధికారుల వద్దకు వెళ్లేందుకు ఎంతో వ్యయప్రయాసలకు గురికావాల్సి వచ్చేదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడా జన్మభూమి కమిటీలు వంటి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా ప్రజల బ్యాంక్ ఖాతాలకే జమ చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో చంద్రగిరి నియోజకవర్గం ఆదర్శంగా నిలుస్తోందన్నారు. నిర్విఘ్నంగా సంక్షేమ పథకాలు అమలుకు సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమానికి తరలివచ్చిన ప్రజలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపీపీ యశోద, సర్పంచ్ నాగజ్యోతి, వైస్ హేమావతి, మాజీ సర్పంచ్, పార్టీ సీనియర్ నాయకులు సుబ్రమణ్యం రెడ్డి, ఎంపీటీసీ యోగానందరెడ్డి, ఇంద్రాణి, గ్రామ కమిటీ అధ్య క్షులు మునస్వామిరెడ్డి, ఢిల్లీ బాబు పాల్గొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులు పరిశీలన

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: దక్షిణ కైలాసమైన శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి వేలాది మంది స్వామి అమ్మవార్లు దర్శనార్థం విచ్చేస్తున్న భక్తులకు వివిధ కోసం ఏర్పాటు చేస్తున్న షెడ్డు ఇంజనీరింగ్ శాఖ అధికారులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, దేవస్థానం, ఈఓ కెవిఎస్ రామారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ తల్లి జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకి నిత్యం స్వామి అమ్మవార్లు దర్శనార్థం కోసం విచ్చేస్తున్న భక్తులు సౌకర్యార్థ కోసం పాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్థలంలో 120ఐ60 రూ.45 లక్షలతో షెడ్డు నిర్మాణ పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. అదేవిధంగా ఈ షెడ్ పనులు కూడా రాబోయే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లోగా పూర్తిచేసే విధంగా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ పనులను కూడా వీలైతే త్వరలో నాణ్యతా పరిమాణాలుతో పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూక రత్నమ్మ, డిఈ శ్రీనివాస్ రెడ్డి, ఏఈ శివ కిషోర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, ప్రతాప్, దేవస్థానం సిబ్బంది చైర్మన్ సిసి సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు, కాంట్రాక్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రామ మందిరానికి ప్రత్యేక పూజలు



హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు

గుడిపాల, మేజర్ న్యూస్: గుడి పాలలో రామభద్రాపురం గ్రామం నందు వెలసిన రామ భజన మందరమున గ్రామ ప్రజలంతా కలిసి అయోధ్యలో రామ మందిర ప్రారంభోత్సవం సందర్భంగా గ్రామ ప్రజలచే భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. మొదట గ్రామంలో ఉన్న వినాయక స్వామికి, గ్రామ దేవత అక్కమ్మకు పూజలు అనంతరం శ్రీసీతారాముల ఉత్సవ మూర్తులకు అభిషేకం అర్చన వేదపండితులు ఆశీర్వాదం తీర్థ ప్రసాదాలు అందుకున్న గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి గోళ్ళ హరిప్రసాద్ చౌదరి , మాజీ సర్పంచ్ ఎడ్లూరి అమరేంద్ర బాబు, గ్రామ పెద్దలు రఘుపతి నాయుడు, సురేంద్ర నాయుడు, ప్రసాద్ నాయుడు, రాజేష్ నాయుడు, ఢిల్లీ నాయుడు, మునిరత్నం నాయుడు, సందీప్, శివప్రసాద్ చౌదరి, వేణుగోపాల్ నాయుడు, మహిళలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు జై. శ్రీరామ్ జై. జై. శ్రీ రామ్ నినాదాలు చేశారు ప్రజల చిరకాలం కోరిక నేడు నెరవేరిందని ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు సంతోష పడే రోజు అని హర్షం వ్యక్తం చేశారు.

# అంతా "రామ"మయం

### ఊరు..వాడ..పల్లె. ఎక్కడ చూసినా రామనామ స్మరణే

కార్వేటి నగరం, మేజర్‌న్యూస్: కార్వేటి నగరం మండలంలో ఉన్న అన్ని గ్రామాల్లో శ్రీ హనుమాన్ లక్ష్మ సీత సమేత కోదండ రామస్వామి ఆలయంలో ఉదయం మూలవర్లకు అభిషేకం, ఉత్సవమూర్తులకు తిరుమంజనం నిర్వహించి ఆలయంలో శ్రీరామనామ సంకీర్తనతో నిర్వహించిన శోభాయాత్ర అత్యద్భుతంగా సాగింది శ్రీరామ నామంతో యావత్ గ్రామం పులకించిపోయింది. చిన్నా పెద్దా తేడా లేకుండా అందరూ కలిసి అత్యంత అద్భుతంగా అయోధ్య బాల రాముని ప్రతిష్ట రోజున పురస్కరించుకుని యావత్ గ్రామం భక్తి మార్గంలో శ్రీరామ నామంతో పులకించి పోయింది. మహిళలు వివిధ భజన సమాజాల సంకీర్తనలతో బాలల కోలాట అనంతరం భారీ మహాన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం తమ తమ ఇంట్లో వద్ద 5 దీపాలు వెలిగించి అయోధ్య నుంచి వచ్చిన తలంబ్రాలను చల్లుకుని కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులు కర్పూరహారతిరిచి మొక్కులు తీర్చుకున్నారు. శ్రీరామ శ్రీరామ కీర్తనలతో మార్మోగింది.



ఆలయ అభివృద్ధి అభివృద్ధి కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు భక్తులు మహిళలు ప్రజలు తదితరులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## పోటీ పరీక్షల్లో సత్తాచాటిన విద్యార్థులు

పెద్దపంజాణి, మేజర్‌న్యూస్: జాతీయ స్థాయిలో జరిగిన నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్ పోటీ పరీక్షల్లో పెద్దపంజాణి ప్రభుత్వ ఉన్నత పాఠశాకు చెందిన 8వతరగతి విద్యార్థులు హాసిని, హఫ్సా, ఫిర్దోస్ సోము, సంధ్యారాణి, వినయ్ ఉత్తమ ప్రతిభ కనబరిచి స్కాలర్ షిప్‌కు ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కేశవపిళ్ళై అభినందనలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసారు.



# స్పందనకు 66 ఫిర్యాదులు

### - ప్రజా సమస్యలకు మొదటి ప్రాధాన్యత - ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి

తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్: స్పందనలో ప్రజా సమస్యలకు మొదట ప్రాధాన్యతగా ఇస్తూ, త్వరితగతిన పరిష్కారం చూపుతామని జిల్లా ఎస్పీ పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగిన స్పందనలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమనికి జిల్లా నలుమూలల నుండి సుమారు 70 మంది ప్రజలు నేరుగా ఎస్పీకి తమ సమస్యలను విన్నవించారు. ఎస్పీ ప్రజల సమస్యలకు సానుకూలంగా స్పందించి ప్రతి ఒక్కరి కేసు విషయాలను కుశలంగా అడిగి తెలుసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్లో అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం తెలిపి స్పందన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించి న్యాయం చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా స్పందన ఫిర్యాదుల పట్ల అలసత్వం వహించకూడదని అధికారులను ఆదేశించారు. స్పందనకు కుటుంబం కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఇతరత్రా కారణాలతో ఫిర్యాదులు చేశారన్నారు. ఎస్పీ కార్యాలయానికి రాలేని వారు మీ పరిధి పోలీస్ స్టేషన్లో కూడా ఫిర్యాదు చేయవచ్చునని, వాటిని కూడా స్పందన ఫిర్యాదుగానే పరిగణిస్తామన్నారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదు లన్నిటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు పరిపాలన వెంకట్రావు, క్రైమ్ విమలకుమారి, లా అండ్ ఆర్డర్ కులశేఖర్, చంద్రగిరి డిఎస్పి యశ్వంత్ పాల్గొన్నారు.



# ఘనంగా అయోధ్య నమూనా శ్రీరామ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు

తిరుపతి అర్బన్, మేజర్ న్యూస్: అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ సందర్భాన్ని పురస్కరించుకుని స్థానిక రైల్వే కాలనీలో సోమవారం శ్రీరామ భక్తుడు శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో వైభవంగా నమూనాఅయోధ్య శ్రీరామ విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ చిత్రపటానికి ఫలాలు పుష్పాదులు సమర్పించి పూజలు చేశారు. అనంతరం పేదలకు శంకరి యాదవ్ అన్నదానం చేశారు. శంకర్ యాదవ్ మాట్లాడుతూ 500 సంవత్సరాలుగా అయోధ్యలో శ్రీరామ మందిరం నిర్మాణానికి నోచుకోకపోవడం బాధాకరమన్నారు. అయితే దేశ ప్రధాని మోడీ సైనికొన్నిలా పోరాడి అయోధ్యలో శ్రీరామ ఆలయ నిర్మాణంతో పాటు శ్రీరామ విగ్రహ ప్రాణప్రతిష్ఠతను ప్రతిష్టించి ప్రపంచవ్యాప్తంగా చాటి చెప్పడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాన్ని రైల్వే కాలనీలో ఘనంగా స్థానిక ప్రజలతో కలిసి నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు మురళి సోము చాణిక్య కొండమ్మ స్థానిక ప్రజలు మహిళలు చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





కాంపౌండ్‌కు భూమి పూజ నిర్వహిస్తున్న దేవస్థానం చైర్మన్

## కాంపౌండ్ వాల్, ఫుట్ పాత్ నిర్మాణానికి భూమి పూజ

శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంకు మూడో గేటు వద్ద రూ.28 లక్షలతో కాంపౌండ్ వాల్, ఫుట్ పాత్‌కి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈఓ కెవెస్ రామారావు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ మూడవ గేటు వద్ద దేవస్థానం సంబంధించిన స్థలంలో ఎటువంటి ఆక్రమణ గురి కాకుండా కోసం, భక్తుల సౌకర్యం కోసం సుమారు 28 లక్షలతో కాంపౌండ్ వాల్, ఫుట్ పాత్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా దేవస్థానానికి విచ్చేస్తున్న భక్తుల కోసం ఫుట్ పాత్ కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ నూక రత్నమ్మ, డిఈ శ్రీనివాసులు రెడ్డి, ఏ ఈ శివ కిషోర్, దేవస్థానం అధికారులు చైర్మన్ సీసీ సుదర్శన్ రెడ్డి, పసుపులేటి కామేశ్వరరావు కాంట్రాక్టర్స్ తేజు పాల్గొన్నారు.

## ఓటు వేసి గెలిపించినందుకు ఇదేనా కృతజ్ఞత



కార్వేటినగరం, మేజర్ న్యూస్: స్థానిక మండల కార్యాలయావరణలో 42వ రోజుగా కొనసాగుతున్న నిరవధిక సమ్మె లో భాగంగా ఆవేదన గురైన అంగన్వాడీ ఉద్యోగులు ఆవేదనతో మాట్లాడుతూ మా సహచరుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలంటూ జగనన్నకు చెబుదాం అంటూ కోటి సంతకాల సేకరణతో విజయవాడకు వెళ్ళిన మా అంగన్వాడీలను అర్ధరాత్రి ఆడవాళ్ళని కూడా చూడకుండా విద్యుత్ సరఫరా నియంత్రించి చీకటిలో బస్సుల లోకి లాక్కెళ్ళి బలవంతంగా ఎక్కించి ఎక్కడికి తరలించారో తెలియని సందిగ్ధంలో వారి కుటుంబ సభ్యులు ఆవేదనకు లోనవుతున్నారని, కనీసం చరవాణిలు కూడా అందుబాటులో లేకపోవడంతో భయాందోళనకు గురిచేస్తుందని, జగనన్న గత ఎన్నికల్లో ఓటు వేసి గెలిపించినందుకు ఇదేనా మీరు మాపై చూపించే కృతజ్ఞత అంటూ ఇకనైనా తమపై దయతో పరిష్కార మార్గాన్ని చూపాలని కోరుతున్నట్లు అంగన్వాడీ ఉద్యోగులు తెలిపారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నా క్యాంటీన్




అన్నదానం చేస్తున్న టిడిపి శ్రేణులు

గుడిపాల, మేజర్ న్యూస్: గుడిపాలలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 182వ రోజు అన్నా క్యాంటీన్ ద్వారా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్య నాయుడు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది పేద ప్రజ లు కార్యక్రమంలో పాల్గొని భోజనం చేశారు. బెంగళూరు వాస్తవ్యులు వి.వి స్కూల్ యజమాని బాలాజీ వారిచే అన్నా క్యాంటీన్‌కు భోజనం విస్తరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడిపాల మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, జై చంద్ర, రవి నాయుడు, మాజీ ఎంపిటిసి రాజా, జయ రామ ,సుధాకర్ యాదవ్, రవి, రఘుపతి నాయుడు ,కార్యదర్శి కిట్టు, శివారెడ్డి ఆనంద్ చౌదరి, మండల ప్రచార కార్యదర్శి కిట్టు ,తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

గుడిపాల, మేజర్‌న్యూస్: గుడిపాల మండల కేంద్రం, కొత్తకోట గ్రామ పరిధిలో ఈరోజు ప్రతి ఇంటి వద్దకే వైద్య సేవలు డాక్టర్ అనూష ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష మాట్లాడుతూ ప్రతి పేదవాడు ఆరోగ్యమే ఉండటమే జగన్ ప్రభుత్వ కర్తవ్యమని డాక్టర్ అనూష తెలిపారు. సీజన్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు. ఆరోగ్య హెల్త్ కార్డు ద్వారా 25 లక్షలు వరకు వైద్యం ఉచితంగా చేసుకోవచ్చని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఎవరికైనా జ్వరం, దగ్గు తలనొప్పి, విరోచనాలు, మొదలైన సమస్యలు ఉంటే వెంటనే ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. నీటిని నిల్వ ఉండకుండా చూడాలని నీటిని నిల్వ ఉంచితే దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకుతుందని ఆమె ప్రజలకు సూచించారు. ప్రతి పేదవాడు ఆరోగ్యంగా ఉండడమే జగన్మోహన్ రెడ్డి ఆశయమని ఆమె తెలిపారు. మంచాన బారిన పడిన రోగులను తమ ఇంటి వద్దకే డాక్టర్ బృందంతో పరీక్షలు నిర్వహించి తగిన మందులను ఇవ్వడం జరుగుతుందన్నారు. కంటి సమస్యలు ఉంటే కంటి పరీక్షల ద్వారా పరీక్షించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది ఓపి ద్వారా పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష ,హైమావతి, సుమతి, గీత ,తమరై, 104 ప్రవీణ్ సిబ్బంది రోగులు పాల్గొన్నారు.



వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ అనూష

## వ్యవసాయ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు

**- డాక్టర్ సి.రమణ**

ఐరాల, మేజర్ న్యూస్: ఐరాల మండలం 35 యర్లంపల్లి గ్రామంలో తిరుపతి వ్యవసాయ విద్యార్థులు గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ పథకం పై స్థానిక సర్పంచ్ మల్లీశ్వరి అధ్యక్షతన రైతు సదస్సు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తిరుపతి సహాయ సంచాలకులు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, డాక్టర్ సి.రమణ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా విడుదల చేసిన వరి, వేరుసెనగ, చెఱకు,రాగి, చిరుధాన్యాలు తదితర పంటల యాజమాన్యం అందుబాటులో ఉన్న విత్తనాలు గురించి తెలియజేశారు. అలాగే జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూధన్ రెడ్డి మామిడిలో ప్రస్తుత సీజన్ లో చేయవల్సిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు. మొదటి పిచికారిలోనే అధిక శక్తి కలిగిని మందులు పిచికారి చేయటం వలన పురుగులు ప్రతిఘటన శక్తిని పెంచుకుంటున్నాయి. ఆ తరువాత ఎటువంటి మందులు పిచికారి చేసినా ప్రయోజనం లేకుండా పోతోంది. ప్రస్తుతం మామిడి మొదటి విడత స్ప్రే కోసం మోనోక్రోటోఫాస్ - 2 మిల్లీ లీటర్, బిప్రోఫైసిన్ -1.5 మిల్లీ లీటర్ కార్బెండిజం - 1.5 మిల్లీ లీటర్ నీటికి కలిపి మొదలు కొమ్మలు అంతా తడిచేటట్లు పిచికారి చేసుకోవాలి. రైతులు ప్రతి స్ప్రే లోనూ వేప, కానుగ సంబంధిత నూనెలు కలుపుకొని వాడటం వల్ల అవి మంచి ప్రయోనకారిగా ఉన్నవిఅన్నారు. కావున రైతులు అందరూ సిఫార్సు చేసిన మందులు మాత్రమే పిచికారి చేయవలసిందిగా తెలియజేశారు. కళాశాల విద్యార్థులు వ్యవసాయ ప్రదర్శనలో బాగంగా సోలార్ ఇరిగేషన్, వర్మీ కంపోస్ట్, పుట్టగొడుగుల పెంపకం, మల్చింగ్, సమగ్ర వ్యవసాయ పద్ధతుల నమూనాలను ప్రదర్శనగా ఉంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కోఆర్డినేటర్ డా రెడ్డిరామ్ శాస్త్రవేత్త వి నాగమణి, ప్రిన్సిపల్ రెప్రజెంటేటివ్ వెంకట రెడ్డి, గ్రామ సర్పంచ్ మల్లీశ్వరి, రైతు బరోసా కేంద్రం సిబ్బంది, వ్యవసాయ కళాశాల విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## డిటిసి ఆదినారాయణకు శుభాకాంక్షలు

తిరుపతి కార్పొరేషన్, మేజర్ న్యూస్: జిల్లా రవాణా శాఖ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించిన ఆదినారాయణకు రాష్ట్ర రవాణా శాఖ సభ్యులు ఎం సునీల్ చక్రవర్తి శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సుబ్రహ్మణ్యం, శ్రీనివాసులు ఉన్నారు.



## క్రీడాకారులకు ఆడుదాం ఆంధ్ర కిట్లు పంపిణీ



పెద్దపంజాణి, మేజర్ న్యూస్: మండల స్థాయి నుండి నియోజక వర్గస్థాయికి ఎంపికైన ఆడుదాం ఆంధ్ర క్రీడాకారులకు సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ప్రభుత్వం పంపిణీ చేసిన కిట్లను అందజేశారు. ఈ సందర్భగా జరిగిన కార్యక్రమంలో పెద్దపంజాణి ఎంపీపీ రెడ్డప్ప, మండల కన్వీనర్ బాగారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు నిర్వహించారని మండల స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు నియోజకవర్గ స్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడా పోటీలలో రాణించాలని సూచించారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, నేటి యువత క్రీడాలపై మరింత ఆసక్తి చూపాలని సూచించారు. ఈ సందర్భంగా మండల స్థాయి క్రికెట్ విభాగంలో గెలుపొందిన అమ్మరాజుపల్లి (బాలురు), కోగిలేరు (బాలికలు), కబడ్డీ విభాగంలో కోగిలేరు (బాలురు), నాగిరెడ్డిపల్లె (బాలికలు), బ్యాడ్మింటన్ విభాగంలో కోగిలేరు (బాలురు), నాగిరెడ్డిపల్లె (బాలికలు), వాలీబాల్ విభాగంలో చలమంగళం (బాలురు) క్రీడాకారులకు ఆయా క్రీడలకు సంబంధించి ప్రభుత్వం నుండి మంజూరైన కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అబ్దుల్ రహీం, ఈఓపిఆర్డి శారదాదేవి, సర్పంచులు రమేష్ బాబు, స్వర్ణమ్మ, నాయకులు అమర్నాథ్ రెడ్డి, కుమార్ రెడ్డి, మునిరాజ, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రామనామ స్మరణతో మార్మోగిన చౌడేపల్లి

**- సంకీర్తనలు పులకించిన భక్త జనాలు**



చౌడేపల్లి, మేజర్ న్యూస్: ఐదు దశాబ్దాల కల సాకారం అవుతున్న వేళ సోమవారం అభిజిత్ లగ్నంలో రామ్ లాల్ (బాల రాముడు) ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవం అంగరంగ వైభవంగా అయోధ్యలో జరగ్గా ఆ సమయంలోనే మండలంలో ఉన్న అన్ని దేవాలయాల్లో ముఖ్యంగా రామాలయాల్లో ప్రతిష్ఠ మహోత్సవ శుభ కార్యాన్ని కనుల పండువగా నిర్వహించారు. సన్నాహాలు చేశారు. తెల్ల వారుజామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి రామాలయం నుంచి శ్రీరామ నామస్మరణ చేస్తూ తిరువీధుల్లో నగర సంకీర్తన చేశారు. అలాగే ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పానకం, వడ పప్పు, ప్రసాదాలు వితరణ చేశారు. అయోధ్యలో జరుగుతున్న రాములోరి ప్రాణ ప్రతిష్ఠ ఉత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారాలు ద్వారా తిలకించి పులకించిపోయారు.దేశ ప్రధాని మోదీ చేతులమీదుగా జరిగే క్రతువు యావత్ భారతావనికే తల మానికమని ఈ ఘనత ప్రధాని మోదీకే దక్కుతుందని కొనియాడారు. మొత్తం మీద దేశ ప్రజల మనోభావాలు నెరవేర్చేందుకు ప్రధానిగా మోడీ చేసిన సాహసాల్లో ఇది ఎంతో ఉత్తమమైనది అని ప్రజలంతా ముక్తకంఠంతో ప్రధానిని అభినందించారు. మండలంలోని గ్రామాల్లో రామనామ కీర్తనలు, భజనలు చేస్తూ ఇంటింటా దీపాలు వెలిగించి భక్తి భావాన్ని చాటారు.



## రామనామ స్మరణతో మారు మ్రోగిన కొత్త వీరపల్లిలి

మేజర్ న్యూస్: మండ లం లోని కొత్త వీరప్పల్లి లో గల కోదండ రామా లయం నందు శ్రీ రామ మందిరం ప్రాణ ప్రతిష్ట సందర్భం గా పూజలు నిర్వహించారు. క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో కొత్త వీరప్పల్లి గ్రామం లో అన్ని కుటుంబాలు పాల్గొన్నారు. ఐదు దశాబ్దాల కల సాకారం అవుతున్న వేళ సోమవారం అభిజిత్ లగ్నంలో రామ్ లాల్ ( బాల రాముడు) ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా అయోధ్యలో జరుగుతున్న సమయాన మండలంలో ఉన్న అన్ని దేవాలయాల్లో ముఖ్యంగా రామాలయాలలో ప్రతిష్ట మహోత్సవ శుభ కార్యాన్ని కనుల పండువగా నిర్వహించేందుకు సన్నాహాలు చేశారు. తెల్ల వారు జామునే నిద్రలేచి పవిత్ర స్నానాలు ఆచరించి రామాలయం నుంచి శ్రీరామ నామస్మరణ చేస్తూ తిరువీధుల్లో రామ సంకీర్తన చేశారు. అలాగే ఉదయం నుంచి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి పానకం,వడ పప్పు,ప్రసాదాలు వితరణ చేశారు. అయోధ్య లో జరుగుతున్న రాములోరి ప్రాణ ప్రతిష్ట ఉత్సవాన్ని ప్రత్యక్ష ప్రసారాలు ద్వారా తిలకించి పులకించి పోయారు.నేడు జరిగే క్రతువు ఏవత్ భారతావనికే తల మానికమని మొత్తం మీద దేశ ప్రజల మనోభావాలు నెరవేర్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన సాహసాల్లో ఇది ఎంతో ఉత్తమమైనది అని ప్రజలంతా ముక్త కంఠంతో అభినందించారు. మండలంలోని గ్రామాల్లో రామనామ కీర్తనలు,భజనలు చేస్తూ, అన్నదానం చేశారు, ఇంటింటా దీపాలు వెలిగించి భక్తి భావాన్ని చాటారు.

## 127 మంది అంగన్వాడీ ఉద్యోగుల తొలగింపు

కార్వేటినగరం, మేజర్ న్యూస్: కార్వేటి నగరం మండలం అంగన్వాడీ ప్రాజెక్టు పరిధిలో పనిచేస్తున్న సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 41 రోజులుగా వివిధ రూపాల్లో నిరసన తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు మేరకు కార్వేటి నగరం మండలంలో 87 మంది, వెదురుకుప్పం మండలంలో 40 మందిని తొలగించినట్లు అధికారులు తెలిపారు.

## అయోధ్య రామ మందిరం చారిత్రాత్మకం

**- చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి**

చంద్రగిరి, మేజర్ న్యూస్: అయోధ్య రామ మందిరం చారిత్రాత్మకమని, ప్రతి ఒక్కరు శ్రీరామచంద్రుని ఆరాధించాలని చంద్రగిరి ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడు, యువ నాయకుడు చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి తెలిపారు. అయోధ్య శ్రీరామ మందిరం ప్రారంభోత్సవం సందర్భంగా చంద్రగిరిలో చేగు యూత్, వైఎస్ఆర్సిపి వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు చేగు ప్రశాంత్ గుప్త ఆధ్వర్యంలో శ్రీరామ చంద్రుడు కటౌట్ కు పాలాభిషేకం చేశారు. అనంతరం చంద్రగిరి టవర్ క్లాక్ వద్ద వినాయక స్వామి ఆలయంలో హర్షిత్ రెడ్డి ప్రత్యేక పూజలు చేసి అక్కడి నుంచి ర్యాలీగా శ్రీ కోదండరామస్వామి ఆలయంకు భజన బృందాలు శ్రీరామ భజన చేస్తూ వెళుతుండగా పట్టు వస్త్రాలు తీసుకొచ్చారు. శ్రీ కోదండ రామస్వామిని దర్శించుకున్న హర్షిత్ రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్ రెడ్డి, జడ్పిటిసి యుగంధర్ రెడ్డి , వైకాపా వాణిజ్య విభాగం నాయకులు చెగు ప్రశాంత్ గుప్తాపలువురు చంద్రగిరి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఆదెమ్మ కుటుంబానికి సిపాయి'భరోసా'

శ్రీకాళహస్తి రూరల్, మేజర్ న్యూస్: శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగలో ఇటీవల మృతి చెందిన ఆదెమ్మ కుటుంబానికి ఎమ్మెల్సీ, రష్ అధినేత డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం అండగా నిలబడ్డారు. ఆమె కుటుంబానికి నెలకు సరిపడా ఇంటి సరుకులు అందజేసి భరోసాగా నిలిచారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీ కండ్రిగకు చెందిన ఆదెమ్మ కర్మ క్రియలు సోమవారం జరిగాయి. కర్మ క్రియలకు హాజరైన ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం మృతునీ కుటుంబాన్ని పరామర్శించారు. నెలకు సరిపడా సిపాయి బరోసా 41 రకాలు నిత్యావసర సరుకులను అందజేశారు. తాను ఎప్పుడూ పేదలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.రత్నం రెడ్డి, వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మధు రెడ్డి, తలప దామోదర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీని సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ అధికారులు

**- పారిశ్రామికవాడ ప్రణాళిక, అమలు, సుస్థిర పట్టణీకరణ సూత్రాల పట్ల ప్రశంస**

శ్రీసిటీ, మేజర్ న్యూస్: భారత్ దర్శన్ స్టడీ టూర్లో భాగంగా 2023 బ్యాచ్ కు చెందిన 19 మంది ట్రైనీ ఐఏఎస్ అధికారులు సోమవారం శ్రీసిటీని సందర్శించారు.శ్రీసిటీ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) సతీష్ కామత్ వీరికి సాదర స్వాగతం పలికారు.ప్రపంచశ్రేణి మౌళిక వసతులు, ప్రత్యేకతలతో పాటు దేశంలోని భారీ పారిశ్రామిక పార్కులలో ఒకటిగా శ్రీసిటీ ఎలా ఉద్భవించింది, మేక్-ఇన్-ఇండియా నినాదం మేరకు అత్యంత వేగంగా ఉద్యోగాల కల్పన,ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థకు ఎలా ఊతమందించి అన్న అంశాలను వారికి వివరించారు. శ్రీసిటీ మౌళిక సదుపాయాలు, వ్యాపార





అనుకూల వాతావరణం అద్భుతం అంటూ ట్రైనీ ఐఏఎస్ల బృందం లీడర్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇతరులు అనుసరించాల్సిన ఒక మోడల్గా దీనిని అభివర్ణించారు. శ్రీసిటీ వాతావరణం, పారిశ్రామిక మౌళిక సదుపాయాలు ఇక్కడ 'సులభతర వ్యాపారం',' సులభతర జీవన సౌలభ్యాన్ని' నిర్ధారిస్తున్నాయన్నారు. ట్రైనీ ఐఏఎస్ అధికారుల పర్యటన పట్ల తన సందేశంలో సంతోషం వ్యక్తం చేసిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ట్రైనీ ఐఏఎస్లే కాకుండా దేశ విదేశాలకు చెందిన అధికారులు, వ్యూహకర్తలు, నిర్వాహకులు, సాంకేతిక నిపుణులు తమ అధ్యయనానికి శ్రీసిటీని ఎంచుకోవడం తమకు గర్వకారణమన్నారు. తమ అనుభవాలను వారితో పంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. పర్యటనలో భాగంగా ట్రైనీ ఐఏఎస్లు శ్రీసిటీ పరిసరాలు సందర్శించారు. శ్రీసిటీ అధికారులతో చర్చల సందర్భంగా పారిశ్రామికవాడకు సంబంధించిన వివిధ అంశాలపై ఆరా తీశారు.

## శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్కు అవార్డు

శ్రీకాళహస్తి మేజర్న్యూస్: హైదరాబాద్ అమీర్పేట్ లోని ఫైవ్ స్టార్ హోటల్ మేరీ గోల్డ్ లో యూనిటెడ్ ది లాజికల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఉపకులపతి, డీన్ వారితోపాటు న్యూ మాక్స్ కుంగ్ ఫు ఆర్గనైజింగ్ ఆఫ్ ఇండియా సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ ఎం ఎన్ రవి కుమార్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో యూనివర్సిటీ చేతులు మీదుగా గౌరవ డాక్టరేట్ సామాజిక న్యాయ సేవలకు గుర్తింపుగా ఐ కరుణ కుమార్ చిత్తూరు జిల్లా న్యాయ సేవా సంస్థ సెక్రటరీ సీనియర్ సివిల్ జడ్జి వారికి ప్రధానం చేయడం జరిగింది బుద్ధ బోధి ధర్మ అవార్డు మండల స్థాయిలో స్వచ్ఛందంగా న్యాయ సేవలు అందిస్తున్న తిరుపతికి చెందిన రేవతి, మహాలక్ష్మి వారితో పాటు శ్రీకాళహస్తి పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎం రమేష్ బాబుకి అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు నరేష్ పవిత్ర లోకేష్ వారి ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు మాజీ ఎంపీ మురళీమోహన్ న్ జయసుధ ప్రముఖ నిర్మాత వెంకటేష్ తోపాటు టర్కీ దేశస్తులు రాయబారి యాల్మన్ అర్హాన్ అ ఖాన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ సంగీత దర్శకుడు శివమణి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు సామాజిక న్యాయ సేవలను గుర్తించి పై సమస్త వారికి తెలియజేసిన జిల్లా కమిటీ సభ్యులైన దర్గా సయ్యద్ బాబా ఫరీద్ గుమ్మల్ల రాజేశ్వరరావు గరికపాటి రమేష్ బాబు ఓరుగంటి నాగేశ్వరరావు ఎంఎస్ జమురుద్ భాష పై అవార్డులు తీసుకున్న వారు ధన్యవాదములు తెలిపారు.





అవార్డు అందుకుంటున్న శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్

## పేదలకు అన్నదానం

తిరుపతి కార్పొరేషన్ మేజర్ న్యూస్: అక్కినేని అభిమాన సంఘం ఆధ్వర్యంలో అక్కినేని నాగెశ్వరరావు 10వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిధిగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు అక్కినేని అభిమాని ఆర్కాట్ కృష్ణప్రసాద్, కార్యదర్శి జగన్నాధం విచ్చేసి అక్కినేని చిత్రపటానికి పూలమాలవేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులు



అర్పించారు. అనంతరం 200 మంది పేదలకు అన్నదానం చేసారు. ఈ సందర్భంగా ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ సినీ ప్రపంచంలో అక్కినేని నాగేశ్వరరావు ఒక పుస్తకంలాంటి వారని ఒక నిఘంటువు అని కొనియాడారు. ఆయనను స్మరించుకుంటూ ప్రతి ఏటా జయంతి, వర్ధంతి వేడుకలు అక్కినేని అభిమాన సంఘం కలసి కట్టుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.తరువాత కార్యదర్శి జగన్నాధం మాట్లాడుతూ అక్కినేని గారు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించారని అయన బాటలో నడుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అక్కినేని అభిమాన సంఘం నాయకులు గోపినాథ్, వేణు, బాలరాజు, ప్రసాద్, గోపి, శ్రీనివాసులు, చంద్ర, గౌరీ, కుమార్, మునికృష్ణారెడ్డి, రామమూర్తి, బాబు, కేశవ, సురేష్ పాల్గొన్నారు.

## వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తిరుపతి కార్పొరేషన్, మేజర్న్యూస్: ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు విజ్ఞప్తి చేశారు. పెండింగ్లో ఉన్న మెడికల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్,



రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి.రవి ప్రభులను కలిసి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏటుకూరి గిరిబాబు మాట్లాడుతూ నేటి నుంచి రెండు రోజులు పాటు ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ వైద్య కళాశాలలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్, ఏరియా ఆసుపత్రులు, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ ఆసుపత్రులు, ఈఎస్ఐ ఆసుపత్రులులో నల్ల బ్యాడ్జీలతో ఒక గంట పాటు నిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించమన్నారు. ఈ మేరకు అన్ని యూనియన్ సంఘాల ప్రతినిధులు నిరసన కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగులకు సిపిఎస్ జిపిఎస్ రద్దుచేసి పాత పెన్షన్ పథకాన్ని అమలు చేయాలని, జూలై 2019 నుండి పెండింగ్లో ఉన్న పి.ఆర్.సి ద్రవ్య ప్రయోజన బకాయిలను వెంటన చెల్లించాలన్నారు. 2 సం.గా పెండింగ్ లో ఉన్న సరెండర్ జీతం బిల్లు వెంటనే చెల్లించాలన్నారు. జూన్ 2014 నుండి ఇప్పటి వరకు నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులను అందరిని క్రమబద్ధీకరణ చేయాలని కోరారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాల సవరణ అంటే కెటగిరీ-1 రూ. 28,000, కెటగిరీ 2 రూ.24,000, కిటగిరీ-3 రూ. 20,000 చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని, పార్మసీ వారికి ఆరోగ్య శ్రీస్టాఫ్ ఇన్సెంటివ్ చెల్లించాలని అలాగే పైన తెలిపిన అన్ని డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ వైద్య కళాశాల ఆంధ్రప్రదేశ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు, సభ్యులు, తిరుపతి బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి కేసీ సుబ్రహ్మణ్యం, అధ్యక్షులు వీర కిరణ్, కోశాధికారి బాలసుబ్రమణ్యం, గిరి కుమార్ , చంద్రశేఖర్, భక్తవత్సలం, రాజరాజేశ్వరి, ఆస్థాన బేగం, కిరణ్, రుయా హాస్పిటల్ సిబ్బంది ప్రభాకర్, సురేంద్ర, పవన్, భువనేశ్వరి, రోజా, సుశీల వసుంధర ఉన్నారు.

## సంస్కృతి వర్సిటీలో ఘనంగా పూజలు

తిరుపతి కార్పోరేషన్ మేజర్న్యూస్:కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అయోధ్య శ్రీరాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని శ్రీరామ మందిరం చక్కటి అలంకరణనను చేసి శ్రీరాముని చిత్రపటానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జివిఎస్ఆర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ భారత దేశం రామ జన్మభూమి అయిన అయోధ్య ఆ బాల రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శ్రీరామునికి ప్రత్యేకంగా అలంకరించి రమభక్తిని, ఆధ్యాత్మిక తత్వాన్ని విశ్వవిద్యాల యంలోని అధ్యాపకులకు, విద్యార్థులకు అందరికీ తెలియజేశామన్నారు. సంస్కృత భాషలో రామాయణం స్థానం, రామాయణ గొప్పతనం అందరికీ తెలిసే విధంగా వివరించారు. శ్రీరాముని ఆశీస్సులు అనుగ్రహం విశ్వవిద్యాలయం, పనిచేస్తున్న ఉద్యోగుల విద్యార్థులపై ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అలాగే



పూజ కార్యక్రమాలు అనంతరం రామాయణ పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. సాయంత్రం సహస్ర దీప అలంకరణ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం ఇన్చార్జి రిజిస్టర్ ప్రొ.ఆర్.జె, రమశ్రీ పాల్గొన్నారు. ఉత్కల పీఠం డైరెక్టర్ డా. జ్ఞానరంజన పండా ఆధ్వర్యంలో రెండు రోజులుగా చక్కటి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు, నగర ప్రజలు పాల్గొని ఎంతో భక్తి శ్రద్ధలతో శ్రీరాముని ఆశీస్సులు పొందారు.




## డాక్టర్ల పై దాడులను ఖండించిన ఐఎంఏ

కల్లూరు మేజర్‌న్యూస్: నేటి సమాజంలో డాక్టర్ల పైన ప్రజలు దాడులు చేస్తున్నారని వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పీలేరు అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం స్థానిక ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో డాక్టర్లు, పోలీసులు, పాత్రికేయులతో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సీఐ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఆసుపత్రుల్లో సీసీ కెమెరాలు, ఆడియో రికార్డింగ్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. ఏమైనా సంఘటనలు జరిగితే సీసీ కెమెరాలు ద్వారా ఆడియో రికార్డింగ్ ద్వారా పూర్వపరాలను పరిశీలించడం జరుగుతుందని అన్నారు. డాక్టర్ రాజా సాబ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించడం జరుగుతున్నదన్నారు. ఆస్పత్రులపైన డాక్టర్లపైన రోగులు గాని, వాళ్ళ బంధువులుగాని దాడులు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు డాక్టర్లు పనిచేయడం జరుగుతున్నదన్నారు. ఇటీవల కాలంలో పీలేరులో పలు ఆస్పత్రుల్లో దాడులను గుర్తుచేసుకొని డాక్టర్లు ఆవేదన వ్యక్తం చేశారు. డాక్టర్లపై దాడి చేస్తే చట్టపరంగా నాన్ బెయిల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర్, కార్యదర్శి డా.పవన్ కుమార్, ట్రెజరర్ డా. ఈశ్వర్ సురేంద్ర ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పనిచేస్తున్న డాక్టర్లు పాల్గొన్నారు.

## వైసిపి నాయకులు గురవయ్య ఆధ్వర్యంలో అన్నదానం

బుచ్చినాయుడు కండ్రిగ మేజర్ న్యూస్ మండలంలోని కంచన పుత్తూరు గ్రామంలో శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయము నందు అయోధ్య రామయ్య ఆయుష శిల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా వైసిపి నాయకులు గెడి తొట్టి గురవయ్య ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.


వైస్సార్సీపీ నాయకులు గురవయ్య ఆధ్వర్యంలో అన్నదానం చేస్తున్న దృశ్యం

# జగమంత రామమయం

- పూజలు, భజనలతో పులకించిన భక్తజనం
- రామ నామం జపంతో హోరెత్తిన భక్తుల నగరం
- అయోధ్య రాముని ప్రాణప్రతి ష్ట లైవ్లో తలకించిన తపించిన భక్తులు



తిరుపతి కార్పొరేషన్ మేజర్‌న్యూస్: అంతా రామమయం.... జగమంతా రామయం అంటూ ఓ సినికవి అందించిన అధ్యాత్మిక సాహిత్య సంగీతం నేడు లోకమంతా భక్తజనం భక్తి పరవశంతో జై శ్రీరామ్ నామ జపంతో పుడమి పులకించింది. విన్నవారికి విన్నంత వారికి తరించినంత జన్మజన్మల పుణ్యఫలమైన 500 ఏళ్ల యావత్ భక్తజనం కల నెరవేరి రోజు సోమవారం, అయోధ్యలో శ్రీరామ మందిరం ప్రారంభం కావడం, తేజోమూర్తి బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట పుణ్య ఘట్టం ఆరంభం కావడంతో లోకమంతా శ్రీరామచంద్రమూర్తి వేడుకలు ఓ పండుగలా హోరెత్తాయి. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పల్లెసీమ నుంచి పట్టణాలు, నగరాలు అయోధ్య రాముని ఆవిష్కరణ పండుగ మహోత్సవంతో నిండుతనంతో అలలారాయి, అయోధ్య రాముని పండుగతో ప్రతి ఇంట జై శ్రీరామ్ జెండా ఆవిష్కరింపబడింది. పచ్చటి తోరణాలు, విశేష పూల అలంకరణలు చేపట్టారు. జై శ్రీరామ్ నామ తోరణాలు ఏర్పాటు చేసి రామభద్రుడి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీసీతారామలక్ష్మణ, హనుమంతుల వారి చిత్రపటాల ఊరేగింపులు ఆధ్యాత్మిక భక్తిని చాటుకున్నారు. వాడ వాడలా రామ భజన మందిరాలలో శ్రీసీతారాముల ఉత్సవమూర్తులను కొలువు తీర్చి ప్రత్యేక హోమాలు, విశేష పూజలు, సుందరాకాండ పారాయణం, హనుమాన్ చాలీసా పఠనం సాగించారు. భక్తజనం రామభజనలతో శ్రీరాముని స్మరిస్తూ భక్తి పరవశంతో తరించారు. అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట ఘట్టాన్ని టీవీలు, బిగ్ స్క్రీన్ల ద్వారా భక్తులకు తిలకించి పరవశించారు. శ్రీరామభద్రుడి పండుగను ఆద్యంతం ఆధ్యాత్మికతతో జరుపుకుంటే నడ పుప్పు అన్న ప్రసాదాలు వితరణ చేసి రామ భక్తి తత్వాన్ని చాటుకున్నారు.

**శ్రీరాముని పండుగతో పులకించిన తిరునగరం...**

అయోధ్యలో శ్రీరామమందిరంతో పాటు బాలరాముని విగ్రహ ప్రాణప్రతిష్ట రోజైన సోమవారం రముణంలోని శ్రీరాముని పండుగతో ఆధ్యాత్మిక తిరునగరం పులకించింది. ప్రతి వీధిలో భజన మందిరాల వద్ద లైవ్ స్క్రీన్లు ఏర్పాటు చేసి అయోధ్య రామమందిరం ప్రారంభం బాలరాముని విగ్రహప్రతిష్ట పుణ్యఘట్టాన్ని కనులారా భక్తజనం తిలకిం పులకించారు. నగర పురవీధులలో రామభజనలు శ్రీరామనామస్మరణలతో హోరెత్తింది. ఇందులో భాగంగా నెహ్రూ వీధిలోని మార్వాడీలు, వ్యాపారులు, యువత ఆధ్వర్యంలో శ్రీరామ చిత్రపటానికి పూజలు నిర్వహించి గోవిందరాజస్వామి కోనేటికట్ట వద్దనున్న వినాయక గుడి వద్ద, స్విమ్స్, ఆర్టీసీ బస్టాండ్, గాంధీరోడ్డు ప్రాంతాల్లో సుమారు 5 వేల మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. అలాగే గోవింద సేవా మండలి ఆధ్వర్యంలో అలిపిరి వద్దనున్న గోశాల వద్ద ప్రత్యేకంగా శ్రీసీతారాములకు పూజలు నిర్వహించి సుందరాకండా పారాయణం, హనుమాన్ చాలీసా పారాయణం చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జగన్నాదం, రాజశేఖర్ గోపి, ప్రభాకర్, చంద్రమౌళి, రమణ పాల్గొన్నారు. అలాగే తీర్థకట్ట వీదిలోని వ్యాపారులు నవారామ్ మలి, ప్రకాష్, శ్యామసుందర్, బాబునాయుడు ఆధ్వర్యంలో శ్రీసీతారాముల పూజలు నిర్వహించి 2 వేల మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. కపిలతీర్థం వద్ద అన్నపూర్ణ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నరసింహరావు, కాకర్ల సురేష్ ఆధ్వర్యంలో గోపూజ, శ్రీసీతారాములకు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ శేఖర్ రెడ్డి విచ్చేసి రెండు వేల మంది భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఉల్లిపట్టెడరామాలయంలో అమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో వేడుకగా అయోధ్య రాముని పండుగ నిర్వహించారు. ఆలయం వద్ద శ్రీసీతారామలక్ష్మణులకు అభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. బిగ్ స్క్రీన్ ఏర్పాటు చేసి భక్తులకు అయోధ్య రామమందిరం ప్రారంభ ఘట్టాన్ని తిలకించే సౌకర్యం కల్పించారు. అనంతరం భక్తులు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నేత మణి నాయుడు, నీరుగట్టు నరేష్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు. అయోధ్యలో రాముని విగ్రహ ప్రతిష్టను పురస్కరించుకొని బీజేపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు గుండాల గోపినాథ్ ఆధ్వర్యంలో శ్రీతాతయ్యగుంట గంగమ్మ ఆలయ ఆవరణలో శ్రీరామచంద్రమూర్తికి పూజలు నిర్వహించి కళాకారులచే రామనామ సంకీర్తనల గానామృతం చేపట్టారు. లైవ్ ద్వారా అయోధ్య బాలరాముని ప్రతిష్ట ఘట్టాన్ని భక్తులకు చూపెట్టారు. భక్తులకు అన్నప్రసాదాలు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ ఆలయ ఈవో మమత, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నందు ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో విద్యార్థుల కోరిక మేరకు ఆన్లైన్ ద్వారా ప్రసరాన్ని ఉపకులపతి ఆచార్య డి.భారతి ప్రత్యేక శ్రద్ధతో ఏర్పాట్లను చేయించారు. ఈ విగ్రహ ప్రతిష్టను ఆన్లైన్ ద్వారా వీక్షించడానికి ఉప కులపతి ఆచార్య డి భారతితో పాటు వివిధ విభాగాధిపతులు విద్యార్థులు టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య డి భారతి మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్టాపన పట్ల హర్షం వ్యక్తం చేశారు. యధా రాజా తథా ప్రజా, ఏకపత్నీవ్రతుడు వంటి గొప్ప గుణాలను సమాజానికి అందించారన్నారు.



శ్రీరామచంద్ర స్వామి తమ జన్మస్థలమైన అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట మహోత్సవన్ని సోమవారం కపిల్ తీర్థం వద్ద ఆన్లైన్ స్క్రీన్లు లో ఏర్పాటు చేసి వారికి హారతులు పట్టి కర్పూర నీరజనాలు అందించి కొబ్బరికాయలు సమర్పించారు. అనంతరం డాక్టర్ శ్రీధర్ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. డాక్టర్లు తిరుమల, కిరణ్, అజయ్ బాబు, మండల అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి, శరత్, బీజేపీ నాయకులు సురేష్, ఆర్ ఎస్ ఎస్ నాయకులు భక్తులు పాల్గొన్నారు.

సెంట్రల్ మండల అధ్యక్షులు పి.మురళి ఏర్పాటు చేసిన గణపతి, సుదర్శన హోమం లో పాల్గొని శ్రీసీతా రాములని పెనుబల చంద్రశేఖర్, గుండాల నాయక్, జనార్ధన్ రెడ్డి, వెంకటేశ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమలలో ముఖ్యఅతిథిగా ఎస్.వి డయాగ్నస్టిక్స్, రేడియాలజిస్ట్ డాక్టర్ దగ్గు మాటి శ్రీహరి రావు పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంఘుల ప్రతినిధులు ఆధ్వర్యంలో శ్రీరాముల చిత్రపటానికి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్న ప్రసాదాలను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కల్లూరు నాగరాజు గౌడ్, ఎస్ వి యు మాజీ పాలక మండలి సభ్యులు మల్లారపు మధు, ఎస్సీ, బిసి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.













# పవనన్న వైపు అడుగులు వేద్దాం....

**జనసేన పార్టీ అభివృద్ధికి తమ వంతు కృషి.. జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సుధాకర్.**
**ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి**
**నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం.**

కల్లూరు మేజర్ న్యూస్: ఉమ్మడి చిత్తూరు జిల్లా పీలేరు నియోజకవర్గంలో జనసేన పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని జనసేన పార్టీ నాయకులు కామిశెట్టి సుధాకర్ అన్నారు. ఆదివారం పీలేరు సమీపంలో ఉన్న శ్రీవారి కల్యాణ మండపంలో కామిశెట్టి సుధాకర్ ఆధ్వర్యంలో భారీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ నాయకుడు మదనపల్లి నుండి మై ఫోర్స్ మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పవనన్న వైపు అడుగులు వేద్దాం.... అన్న కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఉమ్మడి అభ్యర్థి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా రాబోయే ఎన్నికల్లో కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జనసేన పార్టీ, తెలుగుదేశం పార్టీ ఉమ్మడిగా ప్రవేశపెట్టిన ఎన్నికల మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకుని వెళ్లి జనసేన తెలుగుదేశం పార్టీలను అధికారంలోకి తీసుకొచ్చిన అనంతరం తమ వంతు కృషి చేస్తామన్నారు. ఆదివారం జరిగిన సమావేశంలో నియోజకవర్గంలోని 200 కుటుం బాలు జనసేన పార్టీ నాయకుడు కామిశెట్టి సుధాకర్ ఆధ్వ ర్యంలో ఆ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు కలప రవి, చంద్రశేఖర్, మోహన్, గురుమోహన్, ధనశేఖర్, గజేంద్ర తదితరులు పాల్గొన్నారు.



